జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం | 30 జూలై 2025 | పేజీలు : 7




ప్రైవేట్ ఆస్పత్రులు డెంగ్యూ పేరుతో భయభ్రాంతులకు గురి చేయవద్దు



వార్త 8లో



## రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి
# రేషన్ కార్డులు

- నాగార్జునసాగర్ ప్రాజెక్టు గత 3 సార్లు గరిష్ఠ స్థాయికి నీరు చేరడం అదృష్టం
- రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

వార్త 7లో

జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి నల్గొండ జిల్లా, పెద్దవూర మండల కేంద్రంలో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ



వార్త 12లో

## రాష్ట్రంలోని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం

సాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల
మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి.
సాగర్ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో 6 లక్షల 50వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది



## అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఊరేగింపు

వార్త 2లో

# పులిచింతలకు భారీ వరద

- 3 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల
- నాలుగు యూనిట్ల నుండి 105 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి
- నాగార్జున సాగర్ నుండి కొనసాగుతున్న వరద ప్రవాహం



వార్త 2లో

# గేమ్ చెంజర్‌గా కొత్త రేషన్ కార్డు....

# సన్న బియ్యం పంపిణీ

**-ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ ఇండ్లు,రేషన్ కార్డులు**

**-నూతన రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత**

**-396 కోట్ల రూపాయలతో 10,000 ఎకరాలకి నీరు**

**-రాజీవ్ గాంధీ దొండపాడు-2 లిఫ్ట్ కి క్యాబి నెట్ ఆమోదం**

**-హుజూర్ నగర్ నియోజక వర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ 1 గా చేస్తా...**

**-రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**-రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి, మైనార్టీ, వయో వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్**

**హుజూర్ నగర్ జూలై 29 (ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలో సన్న బియ్యం కొత్త రేషన్ కార్డుల పంపిణీ పథకం గేమ్ చెంజర్ గా పనిచేస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హుజూర్ నగర్ పట్టణం కౌండిన్య పంక్షన్ హాల్ నందు మంగళవారం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎస్ సి, ఎస్ టి, మైనారిటీ, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ , జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలోనే హుజూర్నగర్ నుండి సన్న బియ్యం పంపిణి చేసిన ఉగాది పర్వదినం నిలిచి పోతుందని,అలాగే తిరుమలగిరి నుండి నూతన రేషన్ కార్డులు పంపిణి సూర్యాపేట జిల్లా నుండి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సూర్యాపేట జిల్లా నుండి ప్రారంభించిన రెండు పథకాలు చరిత్ర లో గేమ్ చెంజర్స్ గా నిల్చిపోతాయని అన్నారు. గతంలో 10,600 కోట్లు ఖర్చు పెట్టి 89.95 లక్షల కార్డులకి 2.80 కోట్ల మందికి దొడ్డు బియ్యం పంపిణి చేస్తే ప్రజాధనం దుర్వినియోగం అయిందని, అందుకే పేద వారి కడుపు నింపేలా 13,000 కోట్లతో 97.90 లక్షల కార్డులకి 3.10 కోట్ల మందికి కేజీ 57 రూపాయలు ఖర్చు పెట్టి ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్న బియ్యం ఉచితంగా పంపిణి చేస్తున్నామనిఅన్నారు. రైతులకి సన్న వడ్లు పండించేందుకు బోనస్ 500 ఇస్తున్నామని, సన్న వడ్లు సేకరించి మిల్లింగ్ చేసి దారిద్ర్య రేఖకి దిగువన ఉన్న వారు కడుపు నిండా తినేలా రాజకీయాలకి అతీతంగా నూతన కార్డులు,సన్న బియ్యం పంపిణి చేస్తున్నామని తెలిపారు. చింతలపాలెం మండలంలో గతంలో 12,000 కార్డులుంటే 1116 కొత్తగా ఇచ్చామని, గరిడేపల్లి మండలంలో పాతవి 17000 ఉంటే కొత్తవి 2446,హుజూర్నగర్ లో పాతవి 18000, కొత్తవి 2300, మట్టంపల్లి మండలంలో పాతవి 13,800 ఉంటే కొత్తవి 1400,మేళ్లచెర్వులో పాతవి 11,000 ఉంటే కొత్తగా 1200,నేరేడుచర్ల లో పాతవి 11,000 ఉంటే కొత్తగా 1700 అలాగే పాలకీడులో 7000 పాతవి ఉంటే 812 కొత్తవి మొత్తం 11,000 కార్డులు నూతనంగా మంజూరు చేశామని దీని ద్వారా 52,000 మందికి సన్న బియ్యం తినే హక్కు కల్పించామని తెలిపారు. 18 సంవత్సరాల తర్వాత జూలై మాసంలో సాగు నీరు వదలటం జరుగుతుందని నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఇందిరా గాంధీ ప్రారంభించారని నేటికీ చెక్కు చెదరలేదు అని తెలిపారు.396 కోట్ల రూపాయలతో 10,000 ఎకరాలకి నీరు అందించే రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ దొండపాడు 2 కి క్యాబినెట్ ఆమోదం తెలపటం జరిగిందని తెలిపారు. హుజూర్ నగర్ నియోజకవర్గం ని రాష్ట్రములోనే నెంబర్ 1 గా చేస్తానని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.ఇంచార్జి మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత పదేళ్లు ఒక్క కార్డు, ఇల్లులు ఇవ్వలేదని ఇందిరమ్మ రాజ్యములో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, 200 యూనిట్ల కరెంట్, ఉచిత బస్సు, ఉద్యోగాలు,ఇలాంటి మంచి సంక్షేమ పథకాలు ఇస్తున్న ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదలు ఉండాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ల కృషితో ప్రతి పేదవారికి ఆహార భద్రత కల్పించే సన్న బియ్యం,నూతన రేషన్ కార్డులు పంపిణి ప్రారంభించటం మన అదృష్టం అని అన్నారు. కార్డులు రాని వారు ఎవరు అందిలోన పడాల్సిన అవసరం లేదు అని అర్హులైన అందరు రేషన్ కార్డులకి దరఖాస్తు చేసుకోవచ్చు అని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రటరీ డి ఎస్ చౌహన్,జిల్లా ఎస్పి కే నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్డీఓ శ్రీనివాసులు, డి ఎస్ ఓ మోహన్ బాబు,తహసీల్దార్ లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఊరేగింపు

**నార్కట్ పల్లి, జూలై 29 ( ప్రజా జ్యోతి ):**

మండల కేంద్రంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల పక్కన అశోక్ గురు స్వామి నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి రేణుక ఎల్లమ్మ, కాళీమాత విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమాన్ని స్థానిక ఎస్సై కాంతి కుమార్ ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి ఊరేగింపు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తులు తమ ఇంటి ముందుకు వచ్చిన తర్వాత దేవతల విగ్రహాలకు నీళ్లు ఆరబోసి, కొబ్బరికాయ కొట్టి నివాళులు అర్పించాలన్నారు. అమ్మవారి గుడి ప్రాంగణం నుంచి నార్కట్పల్లి బొడ్రాయి వరకు ఊరేగింపు కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో దాండియా కళాకారులు ప్రదర్శన, చిడతల భజన కార్ల ప్రదర్శన ఉంటుందని, మంగళవారం ఉదయం గణపతి పూజ, సకల దేవత హెూమాలు తదితర కార్యక్రమాలను శతాధిక ప్రతిష్టాచార్యులు దేతోజు సత్యనారాయణ శాస్త్రి బృంద సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతాయి అన్నారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారి విగ్రహాలపై బియ్యం, పూలు పండ్లు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకోవాలన్నారు.

# పులిచింతలకు భారీ వరద

**3 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల**

**నాలుగు యూనిట్ల నుండి 105 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి**

**నాగార్జున సాగర్ నుండి కొనసాగుతున్న వరద ప్రవాహం**

చింతలపాలెం, జూలై 29 (ప్రజా జ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి మొత్తం గేట్లు ఎత్తి నీరు విడుదల చేస్తుండడంతో పులిచింతలకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. మంగళవారం సాయంత్రం 8 గంటల వరకు ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 31.1643 టీఎంసీలకు చేరింది. పూర్తి నీటిమట్టం 175 అడుగులు కాగా, ప్రస్తుతం 164.63 అడుగులకు చేరింది. ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 2,18, 473 క్యూసెక్కులు నమోదు కాగా, అవుట్ ఫ్లో 65,613 క్యూసెక్కులుగా నమోదయింది. ప్రాజెక్టు స్పిల్ వే 3 గేట్లు 2 మీటర్లు ఎత్తి 47,613 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. లీకేజీల ద్వారా 400 క్యూసెక్కులు, ప్రాజెక్టు ఎడమవైపున ఉన్న తెలంగాణ జెన్‌కో ద్వారా ద్వారా విద్యుత్ ఉత్పత్తి కోసం 17,600 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. పులిచింతల విద్యుత్ కేంద్ర సామర్థ్యం 120 మెగావాట్లు కాగా, ప్రస్తుతం నాలుగు యూనిట్ల ద్వారా 105 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. కాగా వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చింతలపాలెం తహశీల్దార్ సురేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి టీఆర్ఎస్ పార్టీలో చేరికలంటూ నిన్న పత్రికల్లో వచ్చిన వార్తలు అవాస్తవం

## వారు చేరింది టీఆర్ఎస్ నుంచి బి ఆర్ ఎస్ లో.

### కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి



**మల్లేపల్లి,జూలై 29, (ప్రజాజ్యోతి):**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పాలసీతలికరణ కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూవాళ్ల కార్యకర్తలను వాళ్లే చేర్చుకొని కాంగ్రెస్ పార్టీ నుంచి చేర్చుకున్నారు అనడం వాళ్ళ అవివేకానికి నిదర్శనం అన్నారు.ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉండి టిఆర్ఎస్లోకి తిరిగి చేసిన వారితో మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు..నలుగురు చేరితే 200 మంది చేరాలని చెప్పుకునే దౌర్భాగ్య స్థితిలో టిఆర్ఎస్ పార్టీ ఉంది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కానీ వారిని కాంగ్రెస్ పార్టీకి అంటగట్టడం బిఆర్ఎస్ పార్టీ నిత్య బుద్ధికి తార్కాణం. స్థానిక ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో దిక్కుతోచగా బీఆర్ఎస్ కార్యకర్తలే బీఆర్ఎస్ లో చేరినట్టు బూటకపు ప్రకటనలు..10 ఏళ్ల పాలనలో కొండమల్లేపల్లి మండల ప్రజలకు తీరని అన్యాయం చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ..

18 నెలల కాంగ్రెస్ పాలనలో మహిళలకు ఉచిత బస్సు రైతు రుణమాఫీ రైతు భరోసా ఉచిత కరెంటు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుండి 10 లక్షల పెంపు సన్నం బియ్యం పంపిణీ.కొండమల్లేపల్లి మండలంలో 14058 రైతులకు రుణమాఫీ జరిగింది అక్షరాలలో 15 కోట్ల 60 లక్షల 76,546/-గత 10 ఏళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని దుస్థితి మల్లెపల్లి మండలంలో నేడు ప్రజా ప్రభుత్వంలో కొత్తగా 1395 నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగింది.కొండమల్లేపల్లి మండల కేంద్రంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు కసరత్తు జరుగుతుంది.మీ 10 ఏళ్ల పాలనలో పెండ్లిపాకల ప్రాజెక్టును పట్టించుకోని పాలన మీది. పాత టెండర్లను రద్దుచేసి కొత్త టెండర్లను నూతన ప్రభుత్వం పిలువబోతుంది.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఒక్క సీటు నైనా గెలిపించి చూపించాలని వారు సవాల్ విసిరారు. అన్ని స్థానాల్లో క్లీన్ స్వీప్ చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లక్కీ దాస్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ది శెట్టి సుధాకర్, మాజీ ఎంపిటిసి రాణి రాజి నాయక్, సైదా నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్, మంజుల రవి, యేకుల సురేష్,ఇస్లావత్ సురేష్, కిషన్, విఠల్,నాగేష్,చందర్, సైదులు, శ్రీధర్, కిషన్, రాంబాబు, అంజయ్య, సర్దార్ ఉప సర్పంచ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాక్సింగ్ లో బంగారు, వెండి పతకాలు సాధించిన ఎస్సీ గురుకుల విద్యార్థులు

### అభినందించిన ప్రిన్సిపాల్,ఉపాధ్యాయ బృందం



**మిర్యాలగూడ, జులై 29,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకులానికి చెందిన విద్యార్థులు బాక్సింగ్ పోటీలలో అత్యంత ప్రతిభ కనపరిచి బంగారు, వెండి పతకాలు సాధించారు. విద్యార్థులను మంగళవారం గురుకులం ప్రిన్సిపాల్ డాక్టర్ ఇంద్రావత్ కృష్ణ నాయక్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈనెల 25న షేక్ పేటలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలలో 10వ తరగతి విద్యార్థి పి. సాయి సిద్దార్థ 61-65 కేజీల విభాగం లో బంగారు పతకం సాధించగా, 49-52 కేజీల విభాగంలో డి.దేవా వెండి పతకం సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరింత ప్రతిభ చూపుతూ, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పత కాలు సాధించి గురుకులానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను గుర్తించి మెరికల్లా తీర్చిదిద్దిన పి డి వి.ఆంజనేయులు, పి ఈ టి ఏకస్వామి లను అభినందించారు.

# చిట్యాల గ్రీన్ గ్రో పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

## పోతరాజుల విన్యాసాలతో ఘనంగా బోనాల పండుగ వేడుకలు జరుపుకున్న విద్యార్థిని విద్యార్థులు



**చిట్యాల జులై 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రో పాఠశాలలో తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు పోతరాజులు , దుర్గామాత, ఎల్లమ్మ రూపంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా దుస్తులు ధరించి బోనాలు ఎత్తి అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో మాత్రమే జరుపుకునే బోనాల పండుగ ప్రకృతిని దేవతలుగా మలుచుకొని పూజిస్తామని. బోనం అంటే భోజనం అని ఇందులో రోగ నిరోధ శక్తిని పెంచే పాలు, పెరుగు, బెల్లం, పసుపు , ఉపయోగించి బోనం తయారుచేసి గ్రామదేవతలకు నైవేద్యంగా సమర్పిస్తామని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోలా గోవర్ధన్, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం.. ఏపీడి సురేష్.

**నడిగూడెం ,జులై 29, ప్రజాజ్యోతి:**

శ్రీ శక్తి సంఘాల్లోని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేష్ అన్నారు.మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్ లో మహిళా సమాఖ్య అధ్యక్షులు,వివోకే లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ అన్నారు. శ్రీ శక్తి సంఘాల్లోని సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మంజూరు చేసిన రుణాల ద్వారా వ్యాపారాలు వృద్ధి చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని కోరారు.తీసుకున్న



రుణాలను సకాలంలో రికవరీ చేసి మహిళా సంఘాలు బలోపేతానికి సహకరించాలని కోరారు.సమావేశంలో ఐబీడీపీఎం బెనర్జీ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కంభంపాటి సరిత,ఏపిఎం రామలక్ష్మి, సిసి సాంబయ్య,సిబ్బంది జ్యోతి, శ్రీ శక్తి సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.

# బిసిలకు 42% రిజర్వేషన్ల అమలును అడ్డుకుంటే సహించేది లేదు

## బీసీ ఎంపీలందరు పార్లమెంట్ లో బీసీ బిల్లును 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా కృషి చేయాలి

## బీఆర్ఎస్, బీజేపీలు తప్పుడు గోబెల్స్ ప్రచారాన్ని మానుకోవాలి

## బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్



**నల్గొండ జులై 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలును అడ్డుకునే ప్రయత్నాలను సహించేది లేదని, బీసీ ఎంపీలందరు పార్లమెంట్ లో బీసీ బిల్లును 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా కృషి చేయాలని మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ హితవు పలికారు. ఈ సందర్భంగా కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పెంపుపై బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అదేపనిగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చినా, ఆర్థినెన్స్ తెచ్చినా కోర్టుల్లో నిలవదనే గోబెల్స్ ప్రచారాన్ని మానుకోవాలని హితవు చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్రావు, కేంద్రమంత్రి బండి సంజయ్ బీసీ రిజర్వేషన్లపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపి 3 నెలలు గడిచిందన్నారు. అయినా నేటికీ దానికి ఆమోదం తెలపకుండా బీసీలకు అన్యాయం చేస్తూ, మత ప్రాతిపదికన రిజర్వేషన్లు అంటూ తప్పించుకోవడం వారి దివాలాకోరుతనానికి నిదర్శనమని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం బీసీలకు అమలవుతున్న 27 శాతం రిజర్వేషన్లలో సైతం ముస్లిం సమాజం ఉన్నదని గుర్తు చేశారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలైన చాలా రాష్ట్రాల్లో ముస్లింలకు రిజర్వేషన్లను మత ప్రాతిపదికన అమలు చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్లో కూడా ఉందన్నారు. ఇక బీఆర్ఎస్ నేతలు కేసీఆర్ ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయంలో పాలుపంచుకొని ఈ రోజు బీసీ రిజర్వేషన్లు పెంచాలని మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచాలని కేంద్ర ప్రభుత్వం పై బీఆర్ఎస్ ఢిల్లీలో ధర్నా చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, శేరి రవీందర్, నారగోని వెంకట్, జె. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని సంతోషంగా గడపాలి

## పెన్షనర్లు సామాజిక సేవలో ముందుండాలి

## రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల.సీతారామయ్య

## కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు



**కోదాడ టౌన్ ,జూలై 29 (ప్రజా జ్యోతి):**

విశ్రాంత ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య, కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. మంగళవారం సంఘం కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి. శ్రీనివాసరావు అధ్యక్షతన జులై నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను సామూహికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్ అయిన తర్వాత ఇంటి వద్ద ఒంటరిగా గడపకుండా ప్రతిరోజు సంఘ కార్యాలయానికి వచ్చి ఆట,పాటలతో సంతోషంగా గడపాలన్నారు. కోదాడ యూనిట్ వారు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం జన్మదిన వేడుకలు జరుపుకునే వారిని కేక్ కట్ చేయించి శాలువా, మెమెంటో, పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి. శ్రీనివాసరావు,బొల్లు. రాంబాబు, రఘు వరప్రసాద్, పొట్ట జగ న్మో హన్, హనుమారెడ్డి,వెంకటేశ్వరరావు, విద్యాసాగర్, నరసయ్య, ఖలీల్ అహ్మద్, వీరబాబు, భ్రమరాంబ పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యం

## ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రశేఖర్ రాజు.

**నడిగూడెం, జులై 29, ప్రజా జ్యోతి:**

వ్యక్తిగత పరిశుభ్రతతోనే మనం ఆరోగ్యంగా ఉంటామని విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రశేఖర్ రాజు కోరారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సీజనల్



వ్యాధులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రశేఖర్ రాజు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిలువ ఉన్న ఏ ప్రాంతంలో అయినా దోమలు వృద్ధి చెంది వాటి ద్వారా వ్యాధులు వస్తాయని ముఖ్యంగా ఎండాకాలం వాడిన కూలర్లలో నీరు తీసేయాలని,ఇంటి ఆవరణలోని పనికిరాని వస్తువులను పరిశీలించి నీరు నిలవకుండా తొలగింపజేయాలని, పరిసర ప్రాంతాల్లో కొబ్బరి చిప్పలు,కొబ్బరి బోండాలు, టైర్లు,పూల కుండీలలో నీరు నిలవకుండా చూసుకోవడం వలన దోమలు పుట్టకుండా చూసుకోవడం వలన దోమల ద్వారా వ్యాపించే మలేరియా,డెంగ్యూ,చికున్ గున్యా,బోదకాలు, మెదడువాపు లాంటి వ్యాధులు రాకుండా నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఎయన్ఎం సుజాత, ఆశాలు శ్రీలక్ష్మి, లక్ష్మి,సునిత, సైదమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగు సాహిత్యానికి ఎనలేని కృషి చేసిన సి నా రె

## జప్తి వీరప్ప గూడెం స్కూల్లో ఘనంగా జయంతి వేడుకలు



**మిర్యాలగూడరూరల్, జులై 29,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రముఖ కవి, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత ఆచార్య సింగిరెడ్డి నారాయణరెడ్డి (సినారె)94వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధాన ఉపాధ్యాయుడు గుడిపాటి కోటయ్య ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినారే తన రచనల ద్వారా తెలుగు సాహిత్యానికి ఎనలేని కృషిచేశారని, అలాగే ఇప్పటి యువకులకు, యువ సాహితీవేత్తలకు వారు రాసిన ఆధునికాంధ్ర కవిత్వం,సాంప్రదాయాలు, ప్రయోగాలు అన్న సిద్ధాంత గ్రంథం నేటికీప్రామాణికంగా ఉండటమే వారి యొక్క ప్రతిభకు నిదర్శనమన్నా రు. వారి రచనల్లో శబ్దశక్తి, అర్థయుక్తి ఎంతోమంది ని ఆకర్షించిందన్నారు.సినీ వినీలాకాశంలో నిలిచిన అభినవ అక్షర కర్ణుడుగా "నన్ను దోచుకుందువటే వన్నెల దొరసాని దగ్గర నుండి నేటి అరుంధతి సినిమాలోని జేజమ్మ "పాట వరకు ఎన్నో వందల పాటలను అందించి సినీ కవిగా కీర్తి గడించారని, ప్రపంచ సాహిత్య సమ్మేళనంలో తెలుగు భాష ప్రతినిధిగా పాల్పంచుకున్నారన్నారు. "పల్లెపరిమలం నింపుకొని మట్టిని ముద్దాడిన తెలంగాణ తేజం"కనక వారి సాహిత్య కృషిని నేటి తరం కొనసాగించవలసిన ఆవశ్యకత ఉన్నదని అందుకే నేటి యువకులు, సాహితివేత్తలు వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎడవల్లి దామోదర్ రెడ్డి, పి జగదీశ్వర్ రెడ్డి, ఒట్టె మాధవి, టి శ్రీనివాసరెడ్డి, రవికుమార్, రేణుక విద్యార్థులు పాల్గొన్నారు.

# దాతల సాయంతో విద్యార్థులకు క్రీడా దుస్తులు, షూస్, ఐడీ కార్డులు పంపిణీ

**సారాజిపేట జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా కార్యక్రమం**

**విద్యార్థుల నిర్దేశించి మాట్లాడుతున్న డీఈవో**

**క్రీడా దుస్తులు పొందిన విద్యార్థులతో దాతలు**

**ఆలేరు, జూలై 29(ప్రజా జ్యోతి):**



ఆలేరు మండలం సారాజిపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత




పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు క్రీడా దుస్తులు, షూస్, ఐడి కార్డులు, బెల్ట్‌లను దాతలు ఉచితంగా అందజేశారు. పలువురు దాతల సాయంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. జ్యోతి రాజు అధ్యక్షత వహించినఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి కే. సత్యనారాయణ మాట్లాడు తూ భవిష్యత్తు పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే. పిల్లల అభివృద్ధికి తోడ్పడుతున్న దాతలందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారుక్రీడా దుస్తులను రచ్చ రామ్ నరసయ్య గారు, షూస్‌ను చిలుకు స్వామి గారు, ఐడి కార్డులు మరియు బెల్టను జి. అనూజ గారు విద్యార్థులకు అందజేశారు. పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములైన దాతలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రముఖులు లక్ష్మి, వెంక టయ్య, పుట్టల జ్యోతి, కంతి నాగరాజ్, చిలుకు కిష్టయ్య, గడ సంతల మధుసూదన్, కాంతారావు, శ్రీనివాస్, కృపాకర్, రాజేశ్వర్, సంగీత, దయాకర్, దివాకర్, ఎలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నేడు నూతన రేషన్ కార్డుల పంపిణీ.

**– తహసిల్దార్ రామకృష్ణారెడ్డి"**



**మునగాల జులై 29(ప్రజా జ్యోతి):-**

మునగాల మండల కేంద్రంలోని రైతు వేదికలో నేడు నూతనంగా మంజూరు అయిన 717 రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు మునగాల మండల తహసిల్దార్ రామకృష్ణారెడ్డి, తెలిపారు. మండలంలో మంజూరైనరేషన్ కార్డులను ఆయా గ్రామాలలోనీ రేషన్ డీలర్ల వద్ద తీసుకోవాలని అన్నారు. మంజూరైన నూతన రేషన్ కార్డులు గ్రామాల వారిగా నేలమర్రి 34, తాడువాయి 37, వెంకట్రాంపురం 10, మాధవరం 41, రేపాల 28, సీతానగరం 16, జగన్నాధపురం 38,విజయ రాఘవపురం 15, నరసింహులగూడెం 53, కలకోవ 37, మునగాల 81,నారాయణ గూడెం 63, గణపవరం 52, కొక్కిరేణి 10, తిమ్మారెడ్డి గూడెం 11, బరాకతీగూడెం 90, ఆకు పాముల 33, కోదండరామపురం 13, నరసింహపురం 22, ముకుందాపురం 33, మంజూరైనట్లు తాసిల్దార్ తేలిపారు.

# ఘనంగా "సంప్రదాయబద్ధంగా సీతలా పండగ"

**భూదాన్ పోచంపల్లి, జులై 29 (ప్రజాజ్యోతి)**



మండలంలోని ఇంద్రియల గ్రామంలోని మొర్రివాణికుంట తండాలో మంగళవారం రోజున గిరిజనుల సంప్రదాయమైన సీతలా పండగను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తండా గుడి చైర్మన్ దిరావత్ వెంకటేష్, దారావత్ రవి, గుగులోత్ మహిపాల్, గుగులోత్ దేవా, గుగులోత్ సంత్య, ధీరవత్ పరమేష్,ఇస్లావత్ రాజు,ధీరవత్ మహేందర్, ధీరవత్ భూపాల్, గుగులోత్ కుమార్, బర్మవత్ శ్రీకాంత్, ఇస్లావత్ అర్జున్, బర్మవత్ కార్తీక్ మహిళలు పాల్గొన్నారు.

# సత్యనారాయణ దేవాలయంలో ఘనంగా శ్రావణ మంగళవారం పూజలు

**నాగార్జునసాగర్ జూలై 29 (ప్రజా జ్యోతి)**

శ్రావణ మంగళవారం సందర్భంగా నాగార్జునసాగర్ హిల్ కాలనీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో ఎరుపు,పసుపు వర్ణాలతో కూడిన దుస్తులు ధరించి భక్తిశ్రద్ధలతో కలశ స్థాపన,మంగళ గౌరీ పూజ,108 సార్లు లలిత సహస్రనామాలు,విష్ణు సహస్ర నామాలతో పారాయణం,లక్ష కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రాధాకృష్ణమాచార్యులు, వెంకటాచార్యులు, శ్రీనివాస నరసింహాచార్యులు,ఆలయ వైస్ చైర్మన్ కిషోర్,కార్యదర్శి కృష్ణ ల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరైనారు. మంగళవారం నాగుల పంచమి సందర్భముగా భక్తులు దేవాలయాలలోని నాగదేవత విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు.



# మూడు గ్రామపంచాయతీల కార్మికుల జీతాలు ఎక్కడ?

## ఎవరి నిర్లక్ష్యంతో కార్మిక వేతనాలు ఆగినట్లు

**చింతపల్లి జూలై 29 (ప్రజాజ్యోతి)**

ప్రజల ఆరోగ్యం కాపాడుతూ... గ్రామాల్లోని సమస్యల పరిష్కరానికి శ్రామిస్తున్న పంచాయతీ కార్మికుల కష్టాలు వారికి కనిపించలేదా.. చాలి చాలని జీతాలతో జీవితం వెళ్ళదిస్తూ గ్రామ సమస్యలే తమ సమస్యలు అనుకోని నిత్యం శ్రామిస్తూ గ్రామాలను శుభ్రంచేస్తూ కార్మికుల పరిధిలో ఉన్న సమస్యలను కార్మిక వేతనాలపై నిర్లక్ష్యం వహించిది ఎవరు? చింతపల్లి మండలంలోని తీర్మలాపురం, మదనాపురం,దేన్యాతండా గ్రామపంచాయతీల్లో పనిచేసే కార్మికులకు దాదాపు 5 నుండి 7 నెలల వరకు జీతాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతన్నట్లు తెలిపారు. ఇప్పటికైనా పెండింగ్ ఉన్న కార్మికుల జీతాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## ఎంపిఓ ప్రవీణ్ శ్రీధర్ వివరణ:

పంచాయతీ కార్మికుల వేతనల సమస్య మా దృష్టికి రాలేదు. ఈ మూడు గ్రామపంచాయతీ కార్మికల వేతనాలు పెండింగ్ ఉన్నట్లు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో కార్మిక వేతనాల సమస్య పరిస్కారం అయ్యే విదంగా చర్యలు తీసుకుంట.



# మహా సింహ గర్జనను జయప్రదం చేయాలి

## - ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి సందెల శ్రీనివాస్ మాదిగ

**భూదాన్ పోచంపల్లి, జూలై 29 (ప్రజాజ్యోతి)**

ఆగస్టు 13న జరగబోయే వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు,గీత కార్మికుల పెన్షన్ పెంపు కోసం జరిగే మహా సింహ గర్జనను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి సందెల శ్రీనివాస్ మాదిగ అన్నారు.మండలంలోని జూలూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి సందెల శ్రీనివాస్ మాదిగ విహెచ్పిఎస్ మండల ఇన్చార్జి మల్యాల మధు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్లపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం లేదని చెప్పి మందకృష్ణ మాదిగ నేతృత్వంలో హైదరాబాద్లో జరిగే మహా సింహ గర్జనను పెద్ద ఎత్తున తరలివెళ్లలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాముకుంట్ల బస్సు మాదిగ విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు శివయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ యాకరి రేణుక నర్సింగ్ రావు, కోట్ల నరసింహ, కాసుల భారతమ్మ, సిల్వర్ కుమార్, కాసుల భాను, కాసుల బాలరాజు, బొచ్చు బాలమణి, గోదాస్ గోపాల్, మూటపురం పెంటయ్య, పాముకుంట లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కొలనుపాకలో మాజీ సర్పంచ్ అరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు

## గ్రామాభివృద్ధికి నిస్వార్థంగా కృషిచేసిన ప్రజాప్రియ నేతకు హార్దిక శుభాకాంక్షలు

### కేక్ కట్ చేస్తున్న లక్ష్మీప్రసాద్ రెడ్డి అభిమానులు



**ఆలేరు, జూలై 29(ప్రజా జ్యోతి):**

ఆలేరు మండలం కొలనుపాక గ్రామ మాజీ సర్పంచ్ అరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు గ్రామంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామస్థులు, నేతలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధి పరంగా జిల్లా స్థాయిలో ఒక మోడల్ గ్రామంగా కొలనుపాకను తీర్చిదిద్దడంలో లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పాత్రను నాయకులు ప్రశంసించారు. ప్రజలతో సన్నిహితంగా ఉండి నిత్యం గ్రామాభివృద్ధికి శ్రమించిన ఆయన సేవలు అందరినీ ప్రభావితం చేశాయి. ఈ సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపగా, పలు సా మా జిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ వేడుకలు సంతోషంగా, ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గంగుల శ్రీనివాస్ యాదవ్, బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షుడు మామిడాల భానుచందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు జూంగా స్వామి, గ్రామ సీనియర్ నాయకులు రఘుపతి రెడ్డి, నీల మురళి, కుమ్మరింద్ల అంజయ్య, బొంకురి మల్లేష్, దూసరి గణేష్, మద్దెల సురేష్, పత్తి నర్సింహులు తదితరులు హాజరయ్యారు.

# శారాజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### రిజిస్టర్లను పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

### వైద్య సేవలను గురించి రోగులను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

### వైద్య సేవల పరిస్థితిపై హనుమంతరావు సీరియస్

**ఆలేరు, జూలై 29(ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మంగళవారం ఆలేరు మండలంలోని శారాజిపేట గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి విభాగాలను ఒక్కొక్కటిగా పరిశీలించి సిబ్బంది హాజరుపట్టిక, మందుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగాఖకలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి



అవసరమైన మందులు, వాక్సిన్లు అందుబాటులో ఉంచాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి అని ఆదేశించారు. ఓపీ, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్పేషంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను ఆయన పరిశీలించారు. విధుల్లో హాజరైన మెడికల్ ఆఫీసర్తో పాటు సిబ్బందిని అడిగి హాజరు వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. మీకు ఇచ్చిన మందులు ప్రయోజనం కలిగాయా అని అడిగి వారి అనుభవాలను తెలుసుకున్నారు. ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో స్పుటం టెస్ట్ల కోసం టెక్నీషియన్ లేని సమస్యను వైద్యులు కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో, కలెక్టర్ వెంటనే డీఎంహెచ్ఓతో ఫోన్లో మాట్లాడి టెక్నీషియన్ను వెంటనే నియమించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్తో పాటు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# ఈనెల 31న ఎస్సి గురుకులంలో స్పాట్ కౌన్సిలింగ్

## -ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ. క్రిష్ణ నాయక్

**మిర్యాలగూడ, జూలై 29,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకులంలో ఈనెల 31న మిగిలిన సీట్ల కోసం స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఇంద్రావత్ కృష్ణ నాయక్ మంగళవారం తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో పరిమిత సీట్లు భర్తీ చేసేందుకు నిర్వహిస్తున్న ఈ కౌన్సిలింగ్ కి విద్యార్థులు ఉదయం 9:00గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సంబంధిత ధ్రువీకరణ పత్రాల ఒరిజినల్,జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని కోరారు. మధ్యాహ్నం 2:00 గంటల నుండి మెరిట్ ప్రాతిపదికన పరిమితకాలేలు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# కమ్మ సామాజిక వర్గం పై అనుచిత వ్యాఖ్యలు అమానుషం.

## -కోదాడ నియోజకవర్గ కమ్మ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు. డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల జూలై 29 (ప్రజాజ్యోతి):-**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి. చెందిన బిజెపి పార్టీ యంపీ సీఎం రమేష్ తెలంగాణ రాష్ట్రానికి చెందిన భారత రాష్ట్రసమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కమ్మ సామాజిక వర్గం పై అసభ్య,అనుచిత వ్యాఖ్యలు చేశారని , వారిపై రాజకీయ విమర్శలు చేశారు అని వాటిపై కేటీఆర్ స్పందించాలని మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన కోదాడ నియోజకవర్గ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సీఎం రమేష్ మాట్లాడుతూ అందుకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయని తానే స్వయంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ చెప్పారని కానీ రెండు రోజులు గడిచినా కేటీఆర్ కమ్మ సామాజిక వర్గం పైఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు అని ఖండించక పోగా రమేష్ చేసిన రాజకీయ విమర్శలు అయిన బీఆర్ఎస్ పార్టీ బిజెపి లో విలీనం వార్తలు ఖండించి కమ్మ సామాజిక వర్గం పై చేసిన వ్యాఖ్యలు ఖండించక పోవడం చూస్తే వారు కమ్మ సామాజిక వర్గం పై నే ఉద్దేశపూర్వకంగా విమర్శలు చేశారు అని భావించవలసి వస్తుందని కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేయకపోతే ఖండించాలని. లేకపోతే బహిరంగంగా కమ్మ సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో



రాబోయే రోజుల్లో రాజకీయంగా బుద్ది చెపుతామని రాజకీయాల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని, గెలుపు ,ఓటములు సహజమని గుర్తించాలని అధికారం కోల్పోయిన తర్వాత సహనం కోల్పోయి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని కులాలను నిందించడం ఓటరులను దుర్భాషలాడటం రైతులపట్ల అమర్యాదగ మాట్లాడటం దురదృష్టకరమని ఇటీవల ఇతరత్రా కేసులలో విచారణ ఎదుర్కొంటు మతి భ్రమించిఎవేవో మాట్లాడుతూ ప్రజలలో పలచన అవుతున్నారని తక్షణమే కమ్మ సామాజిక వర్గం పై ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయకపోతే ఖండించాలని, లేకపోతే కమ్మ సామాజిక వర్గానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు

**నాగార్జునసాగర్ ప్రాజెక్టు గత 3 సార్లు గరిష్ట స్థాయికి నీరు చేరడం అదృష్టం**

**రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి నల్గొండ జిల్లా, పెద్దవూర మండల కేంద్రంలోనిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ**





**నల్గొండ జులై 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి నల్గొండ జిల్లా, పెద్దవూర మండల కేంద్రంలోనిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తమ ప్రభుత్వం ఏర్పడినప్పుడు రాష్ట్రంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉండేవని, రెండు కోట్ల 80 లక్షల మంది సభ్యులు ఉండేవారని, ఆ సంఖ్య ఇప్పుడు 97 లక్షలకు పెరిగిందని, మూడు కోట్ల 15 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. సమాజంలో ఎక్కువ శాతం మంది పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోనే కొత్తగా 10800 రేషన్ కార్డు ఇస్తున్నామని, 52,000 మందికి కొత్తగా లబ్ధిదారులను చేర్చడం జరిగిందని తెలిపారు. అర్హులైన వారందరికి రేషన్ కార్డులు ఇచ్చే వరకు ఇది కొనసాగుతుందని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు గత 3 సార్లు గరిష్ట స్థాయికి నీరు చేరడం అదృష్టం అని అన్నారు. వ్యవసాయ శాఖ, ఇరిగేషన్ శాఖ సమన్వయంతో గత యాసంగి, వానకాలం కలిపి రెండు కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించడం జరిగిందని, భారత దేశంలో ఇప్పటివరకు ఇంత పంట పండలేదన్నారు.పంట పండించడమే కాకుండా ప్రతి గింజ కొంటున్నామని తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధికి భవిష్యత్తులో తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో నాగార్జున్ సాగర్ ప్రాజెక్టు గొప్పదనాన్ని మర్చిపోలేమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయలేదని అన్నారు. జిల్లాలో నాలుగు లక్షల 65398 రేషన్ కార్డులు ఉన్నాయని, కొత్తగా 62155 ఇచ్చామని, నాగార్జునసాగర్ నియోజక వర్గంలో కొత్తగా 10747 కార్డులు ఇవ్వడం సంతోషమని, రేషన్ కార్డుల వల్ల అన్ని సంక్షేమ పథకాలకు అర్హులు అవుతారని, అంతేగాక సన్నబియ్యం పొందుతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఉచిత బస్సు, 200 యూనిట్ల వరకు ఉచిత పవర్, అలాగే రైతు రుణమాఫీ, రైతుభరోసా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదని అన్నారు. రేషన్ కార్డుల పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. గడచిన 18 ఏళ్లలో మొదటిసారిగా జూలై నెలలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి అన్ని గేట్లు తెరవడం చారిత్రాత్మకమని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ పెద్దవూర మండలంలోని 1200 కొత్త కార్డులు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. రేషన్ కార్డు స్కాలర్షిప్స్, పాఠశాలలు, ఆరోగ్య విషయాలకు లబ్ధి పొందేందుకు ప్రయోజనం చేకూరుస్తుందని, రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అని, చనిపోయిన వారి పేర్లు తొలగించడం, కొత్తవారిని ఎక్కించడంలో ప్రజలు సహకరించాలని, త్రిపురారం, పెద్దవూర మండలాలలో ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తుల సమర్పణలో తప్పిపోయిన గ్రామాల్లో త్వరలోనే సరి చేస్తామని, ధాన్యం కొనుగోలులో పెద్దపురం మండల పిఎసిఎస్ జిల్లాలోని మూడవ అతిపెద్ద కేంద్రంగా నిలిచిందని, సన్న బియ్యం లో సైతం పెద్దవూర రెండవ స్థానంలో ఉందని, రేషన్ కార్డు రాని వారికి వారంలో ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లింగారెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు సత్యం, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్ మొదటి సంవత్సరం స్పాట్ అడ్మిషన్ లను సద్వినియోగం చేసుకోవాలి

**జూలై 31 నుండి స్పాట్ కౌన్సిలింగ్**

**తుంగతుర్తి బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి**

**తుంగతుర్తి, జులై 29, (ప్రజా జ్యోతి):**

తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల తుంగతుర్తి నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సి ఈ సి మరియు హెచ్ ఇ సి లో పరిమిత ఖాళీల కు గాను కార్యదర్శి అలుగు వర్షిని ఆదేశాల మేరకు ఈ నెల తేదీ 31.07.2025 నాడు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి – 2025 పదవ తరగతిలో మొదటి సారి పాస్ అయినటువంటి విద్యార్థుల నుండి 31 వ తేదీ రోజు తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల తుంగతుర్తి లో ఉదయం 9:00 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు అప్లికేషన్లు స్వీకరించబడుననీ, మధ్యాహ్నం 2:00 తర్వాత మెరిట్ ప్రకారం స్పాట్ అడ్మిషన్స్ కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని తెలియజేశారు. అడ్మిషన్ కోరు విద్యార్థుల ఒరిజినల్ కుల, ఆదాయ సర్టిఫికెట్స్, ఎస్ ఎస్ సి ఆన్లైన్ మెమో, టీసీ, స్టడీ కండక్ట్ లతో పాటు ఆధార్ మరియు రేషన్ కార్డు ఉన్నచో రేషన్ కార్డు జిరాక్స్ మరియు మొదలైనవి జిరాక్స్ కాపీలతో హాజరై ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మొక్కలు నాటిన డాక్టర్ సుధాకర్

**మఠంపల్లి జూలై 29 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో వన మహోత్సవ



కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటి సిబ్బందితో కలిసి మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 15 వరకు పీహెచ్సీలకు 100 మొక్కలు నాటాల్సి ఉండగా మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు ఈనాడు మనం నాటిన మొక్కలు నేటితరాలకే కాకుండా భావితరాలకు కూడా భవిష్యత్తును ఇస్తాయని పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించుకోవడానికి మొక్కలు పెంచుకోవడమే ఉత్తమమైన మార్గం తప్ప వేరే మార్గాలు లేవని వాపోయారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మరియు మండల పరిధిలోని ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంతపురి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

లబ్ధిదారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు

లబ్ధిదారులు నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని సూచనలు ఇస్తున్న కలెక్టర్

**ఆలేరు, జూలై 29(ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ కలెక్టర్ హనుమంత రావు మంగళవారం ఆలేరు మండలంలోని మంతపురి గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అసంపూర్ణంగా ఉన్న ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఇందిరమ్మ పథకానికి కేటాయించబడిన ఇళ్లను గడువు సమయంలోనే పూర్తి చేయాలని లబ్ధిదారులకు కలెక్టర్ స్పష్టంగా సూచించారు. ప్రభుత్వం అందజేస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకుని నిర్మాణాన్ని వేగంగా ముగించాలని పిలుపునిచ్చారు. నిర్మాణంలో వేళాపాళాలపై కూడా అధికారులను అప్రమత్తం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఆలేరు యం.పి.డి.ఓ. సత్యాంజనేయ ప్రసాద్, యం.పి.ఓ. అనురాధ , హౌసింగ్ విభాగం ఏ.ఇ. జ్యోతి , మంతపురి గ్రామ ప్రత్యేక అధికారి పి. చైతన్య, పంచాయతీ కార్యదర్శి జి. శ్రీకాంత్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, పలువురు నాయకులు కూడా ఈ తనిఖీలో పాల్గొన్నారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా అధికారులు ప్రజల ఫిర్యాదులు స్వీకరించి, నిర్మాణాల పురోగతిని సమీక్షించారు. నిర్మాణాలు పూర్తి కాకపోవడంపై కొందరు లబ్ధిదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు వ్యక్తపరిచారు. వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# అవార్డు అందుకున్న టీచర్ ను సన్మానించిన ప్రవీణ్ కుమార్

**భువనగిరి,జులై 29 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ యోగ టీచర్ కో ఆర్డినేషన్,కమిటీ (టి వై టీసీసీ నుండి రామన్నపేట మండలం పరిధికి,చెందిన రామన్నపేట కుమ్మరి,సంఘం కన్వీనర్ బొడ్డుపల్లి సైదులు కి తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం,యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఘన సన్మానం. చేయడం జరిగింది. ఈ సందర్భంగా యాదాద్రి భువన గిరి,జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మా శాలివాహన కుమ్మరి సంఘానికి చెందిన బొడ్డుపల్లి సైదులుకు తెలంగాణ యోగ టీచర్ కోఆర్డినేషన్ కమిటీ నుండి బెస్ట్ యోగా టీచర్ అవార్డు అందుకున్నందుకు అతడిని అభినందిస్తూ ఇంకా మరెన్నో అవార్డులు తీసుకో వాలని తన భుజం తట్టి ప్రోత్సహించారు.తదనంతరం బొడ్డుపల్లి సైదులుకు శాలువా తో ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ గారు, జిల్లా కార్యవర్గం గుమ్మడిల్లి భాస్కర్, తాడూరుఆంజనేయులు డిసిఎం, బలరాం,తాడూరి సత్యనారాయణ,చిలువేరు తిరుమలేష్,చిట్టిమల్ల రవికుమార్ సన్మానించారు.



# దళితులపై అక్రమ కేసులను నిరసిస్తూ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

-చెరువు శిఖం భూమి పై సాగుకు హక్కు కల్పించాలని తహసిల్దార్ కు వినతి

-దళితులపై అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్న మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

-దళితుల నిరసనకు పలు రాజకీయ పార్టీలు మరియు దళిత సంఘాల మద్దతు

-ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ని సస్పెండ్ చేయాలని డిమాండ్





**మునగాల, జులై 29 (ప్రజా జ్యోతి)**

మునగాల మండల పరిధిలోని గణపవరం గ్రామంలో చెరువుశిఖం భూమి విషయమై గత సంవత్సర కాలంగా గ్రామానికి చెందిన దళిత కుటుంబాలపై అక్రమంగా కేసులు నమోదు చేస్తూ తమని ఇబ్బందులకు గురిచేస్తున్న మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పై చట్టరీత్యా తక్షణమే చర్యలు తీసుకొని ఆయనను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు పలువురు గణపవరం గ్రామానికి చెందిన దళితులు ధర్నా నిర్వహించారు, అనంతరం స్థానిక తహసిల్దార్ కు గణపవరం గ్రామంలోని చెరువు భూమిలో భూమి యాజమాన్య హక్కు కల్పించి నిరుపేదలైన దళితులకు సేద్యం చేసుకునేందుకు అవకాశం కల్పించాలని తహసీల్దార్ రామకృష్ణారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు, తదుపరి స్థానిక అంబేద్కర్ విగ్రహం నందు దళితులపై అక్రమ కేసులు నమోదును నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి తమ యొక్క నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు, ఈ సందర్భంగా పలువురు దళితులు మాట్లాడుతూ భూమి లేని నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన తాము గణపవరం చెరువు శిఖం భూమిలో ఎన్నో ఏళ్లుగాసేద్యం చేసుకుని బ్రతుకుతుండగా, అదే గ్రామానికి చెందిన గోపిరెడ్డి నాగిరెడ్డి అనే 20 ఎకరాల భూస్వామి తమపై దౌర్జన్యంగా గత సంవత్సర కాలంగా తప్పుడు కేసులు పెడుతూ తమ తాతల తండ్రుల నుండి భూమిని నమ్ముకొని బతుకుతున్న తమను కావాలని పలు రకాలుగా ఇబ్బందులు పెడుతూ డబ్బులు వెదజల్లి అక్రమ కేసులు తమపై బనాయించి స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారని బాధిత దళిత కుటుంబాలకు చెందిన సూరేపల్లి రాములు, సూరేపల్లి గోపి, సూరేపల్లి శ్రీను,సూరేపల్లి రమేష్ తదితరులు తమ యొక్క ఆవేదనను వెళ్ళబుచ్చారు, సెంటు భూమిలేని తాము తిండి గింజల కోసం కుటుంబ పోసిన కోసం చెరువులో సమృద్ధిగా నీళ్ళు ఉన్నప్పుడు పంట చేసుకునే వీలు లేక తెలియనప్పుడు మాత్రమే సేద్యం చేస్తూ జీవనం గడుపుతున్నామని అలాంటి తమపై కావాలని నాగిరెడ్డి ఇబ్బందులకు గురి చేస్తూ అధికార బలంతో డబ్బు బలంతో తమపై అక్రమంగా కేసులు బనాయించి తమను సమాజంలో తప్పుడు వ్యక్తులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తూ,మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇట్టి విషయమే తాము గతంలోనే జిల్లా కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేశామని ఎక్కడ సరైన న్యాయం జరగకపోవడంతో నేడు తమ యొక్క నిరసనను తెలియజేస్తున్నామని వారు తెలిపారు,కావున ఇప్పటికైనా రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు దళితులుగా మాకు జరుగుతున్న అన్యాయంపై సమగ్రంగా విచారించి న్యాయం చేయాలని వారు కోరారు, ఈ నిరసన కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం, బిఆర్ఎస్ మునగాల పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ఎల్పి రామయ్య, కాంగ్రెస్ పార్టీ గణపవరం గ్రామ శాఖ అధ్యక్షుడు సూరేపల్లి రమేష్ మరియు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, సూరేపల్లి పిచ్చయ్య, సూరేపల్లి కోటయ్య, సూరేపల్లి వెంకన్న, మాతంగి భిక్షం, బచ్చలకూరి వెంకటేష్, సూర్యపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

# మంతపురి గ్రామంలో వెటర్నరీ హెల్త్ క్యాంపును పరిశీలించిన కలెక్టర్

గొర్రెలకు బ్లూ టంగ్ వ్యాక్సిన్ వినియోగాన్ని పరిశీలిస్తున్న హనుమంత రావు

**ఆలేరు, జూలై 29(ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు మంగళవారం ఆలేరు మండలం మంతపురి గ్రామంలో నిర్వహిస్తున్న వెటర్నరీ హెల్త్ క్యాంపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో చేపట్టిన సామూహిక వెటర్నరీ ఆరోగ్య శిబిరాల పర్యవేక్షణలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా క్యాంపులో గొర్రెలకు అందిస్తున్న బ్లూ టంగ్ వ్యాక్సిన్ (నాలుక బ్లూ కలర్) వేసే విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. టెక్నికల్ సిబ్బంది నుండి వ్యాక్సిన్ విధానం, నిల్వ, పంపిణీ గురించి వివరాలు తెలుసుకున్నారు. గొర్రెలు, మేకల ఆరోగ్య పరిరక్షణకు ఈ వ్యాక్సిన్ ఎంతగా ఉపయోగపడుతోందో ఆయన చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం వ్యవసాయ ఉత్పత్తికి మద్దతుగా నిలుస్తుంది. రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడాలంటే పశు వైద్య సేవలు శక్తివంతంగా ఉండాలి. ప్రతి శిబిరాన్ని సమర్థంగా నిర్వహించాలి అని అన్నారు. ఈ తనిఖీలో వెటర్నరీ డిపార్ట్‌మెంట్ అధికారులతో పాటు, మండల అధికారులు, పశువైద్యులు, గ్రామ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు చెందిన 1176 గొర్రెలకు టీకాలు వేశారు. వైద్య సేవలపై రైతులు సంతృప్తి వ్యక్తం చేయడంతో కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి చైతన్య, సిబ్బంది రమా, స్వామి, రైతులు బిట్కూరి గణేష్, ఆరే నర్సింలు, మంతపురి అంజయ్య తదితరులు ఉన్నారు.



# ఇంటింటా ఫీవర్ సర్వే



**గరిడేపల్లి,జూలై 29(ప్రజా జ్యోతి):**

సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఇంటింటాఫీవర్ సర్వే నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా.వి. నరేష్ తెలిపారు.మంగళ వారం సూర్యాపేట జిల్లా గరిడే పల్లి మండలం పరెడ్డిగూడెం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి డెంగ్యూ ఫీవర్ సర్వేను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 120 ఇండ్లలో ఫీవర్ సర్వే నిర్వహించామని,అందులో ఇద్దరు జ్వరంతో బాధపడుతున్నట్లు తెలిసి వారికి మలేరియా, డెంగ్యూ, ఆర్ డిటి పరీక్షలు నిర్వహించా మన్నారు .వారికి కూడా నెగిటివ్ వచ్చిందన్నారు. మలేరియా, డెంగ్యూ తో పాటు సీజనల్ వ్యాధులను కట్టడి చేయడానికి ప్రయత్నిస్తున్నా మని అన్ని గ్రామాల్లో ఫీవర్ సర్వే నిర్వహించామన్నారు. జ్వర లక్షణాలు ఉన్నట్లయితే మా యొక్క సిబ్బందితో పరీక్షలు చేయించుకోవాల న్నారు.ఆరోగ్య కేంద్రానికి వచ్చినట్లయితే ఆధార్ కార్డు తప్పనిసరి తీసుకొని రావాలని ఉచిత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇంట్లో, ఇంటి ఆవరణంలో పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని మీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. టైఫాయిడ్,డయేరియా వ్యాధులు రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు నీటిని వేడి చేసి చల్లార్చుకొని వడపోసి తాగాలన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు బీపీ టెస్టులు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ఎ.రామకృష్ణ,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్,సెక్రెటరీ రేణుక,ఏఎన్ఎం విజయ,ఆశా కార్యకర్తలు భవాని,స్వర్ణ, బూబమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ

**గరిడేపల్లి,జూలై 29(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని ఎంపీపీఎస్,పొనుగోడు ఎంపీపీఎస్,జడ్పీహె చ్ఎస్ పాఠశాలను ఎంఈఓ ఛత్రు నాయక్ మంగళవారం సందర్శించారు.పాఠశాలలో ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపి లో భాగంగా నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని అన్నారు. ఉపాధ్యాయుల,విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ సూచన ప్రకారం ఆగస్టు 15 వరకు అందరు విద్యార్థులకు చదవడం,రాయడం,గణితంలో చతుర్విధ ప్రక్రియ వచ్చే విధంగా చూడాలన్నారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం



జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయు రాలు ప్రసన్న కుమారి, జిహెచ్ఎం కే.హైమావతి,పిడి రాంప్రసాద్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాల్లు, విద్యార్థులు,మధ్యాహ్న భోజన ఏజెన్సీవారు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల మేకలకు మందులు పంపిణీ చేయాలని జిల్లా జె.డి.కు వినతిపత్రం అందజేత

**జాయింట్ డైరెక్టర్ కు వినతి పత్రం అందజేస్తున్న సంఘం నాయకులు**

**సీజన్ వారీ వ్యాధుల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని పశు సంక్షేమ సంఘం విజ్ఞప్తి**



**ఆలేరు, జూలై 29(ప్రజా జ్యోతి):**

జిల్లాలో గొర్రెలు, మేకలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన మందుల పంపిణీ పై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ, జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గౌరవనీయ జిల్లా పశువైద్య అధికారి (జె డి)కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు దేశబోయిన సూర్యనారాయణ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా నట్టల నివారణ మందులు (మెట్టల మందులు) పశు వైద్యశాఖ ద్వారా పంపిణీ చేయడం లేదన్నారు . దీని వల్ల గొర్రెల ఎదుగుదల మందగిస్తుందని, సీజన్లో వచ్చే మూతి వాపు, పురురోగం, అమ్మతల్లి, చిటిక వ్యాధుల నివారణ మందులు ప్రభుత్వ దవాఖానాల్లో అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం. చేశారు. గొర్రెల కాపరులు వేల రూపాయలు ఖర్చుచేసి ప్రైవేట్ మెడికల్ షాపుల్లో మందులు కొనుగోలు చేస్తున్నారని, వాటిలో నాణ్యతపై కూడా అనుమానాలున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.వినతి పత్రం లో పేర్కొన్న ప్రధాన అంశాలను పరిశీలించాలని అన్నారు. సీజన్లను అనుసరించి గొర్రెల మేకలకు అవసరమైన టీకాలు, మందులు దవాఖానాల్లో అందుబాటులో ఉంచాలని, అత్యవసరంగా గొర్రెలు ప్రమాదాల వల్ల చనిపోతే బీమా సదుపాయం కల్పించాలి. గ్రామాల గొర్రెల సంఘాలకి గవర్నమెంట్ ఆధ్వర్యంలో ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ లో భాగంగా రుణాలకు దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు వెంటనే లోన్లు మంజూరు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు జిల్లె నరసింహ, ప్రధాన కార్యదర్శి సోము రమేష్ యాదవ్, హక్కుల విద్యావంతుల జిల్లా అధ్యక్షులు కొత్తపెల్లి ఆనంద్ యాదవ్, బోనగిరి మాజీ అధ్యక్షులు ఊదరి నరసింహ, పాక జమ్మయ్య, పాక గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి ని అభివృద్ధి పరచడమే తన ప్రధాన ఉద్దేశం ...కమిషనర్ రామలింగం



**భువనగిరి,జూలై 29**

(ప్రజాజ్యోతి)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు 57వ రోజు అయినందున భువనగిరి పురపాలక సంఘంలో,మున్సిపల్ కమిషనర్ జి.రామలింగం, వివిధ వార్డులలో పర్యటించి ఈ క్రింద తెలిపిన వివిధ పనులను చేపట్టడం జరిగింది. వార్డు నెం.2,4,5,7,18వార్డు లయందు తడి,చెత్త అనగా నేమి పొడి చెత్త అనగానేమి, వివరముగా ప్రతి గృహిణికి వివరించి మరియు పారిశుధ్య వాహనానికి ఏ విధంగా, అందించాలో వారికి వివరించడం జరిగింది. ప్రతిరోజు,క్రమం తప్పకుండా దోమల నివారణకై ఇట్టి వార్డులలో స్ప్రే చేయించడం మరియు నిల్వ ఉన్న నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చి మొక్కలను,చెత్తా చెదార మును శుభ్రం చేయడం జరుగుతుంది. దోమల నివారణకై,నిల్వ ఉన్న నీటి పాత్రలను, నీటి గోళాలను, టైర్లు ట్యూబులు మరియు ఇతర పరిసరాలలో ఉన్నటు వంటి నీటిని శుభ్రం చేయడం జరిగింది.కమర్షియల్ అసెస్మెంట్ కలిగి యుండి ట్రేడ్ లైసెన్స్ లేని వాటిని గుర్తించి అటు గుర్తించిన వాటికి వెంటనే జరుగుతున్నది. అదే విధంగా భువన్ సర్వే కార్య క్రమంలో భాగంగా అందర్ అస్సెస్డ్,వాటిని గుర్తించి వాటి యొక్క కొలతలు తీసుకుని భువన్,సాటిలైట్ యాప్ ద్వారా ఆన్లైన్ చేయుచ్చు పన్నులు విధించడం జరుగుతుంది.ఈ కార్య క్రమంలో రెవెన్యూ అధికారి రెవెన్యూ ఇన్స్పెక్టర్స్,శానిటరి ఇన్స్పెక్టర్ వార్డు ఆదికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పివిరావు మాల మహానాడు గొంద్రియాల గ్రామశాఖ అధ్యక్షుడు గా వెంకట్రామయ్య

**కోదాడ రూరల్, జూలై 29 (ప్రజా జ్యోతి):**

పివిరావు మాలమహానాడు అనంతగిరి మండలం గొంద్రియాల గ్రామశాఖ అధ్యక్షుడిగా కంకణాల వెంకటరామయ్య ను రాష్ట్ర అధ్యక్షులు సాలే రామారావు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు నియోజకవర్గ అధ్యక్షులు గాదరి డానియల్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు గ్రామ శాఖ, మండల అధ్యక్షులు ఎన్నిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన పివి రావు మాల మహానాడు సంఘాలను పటిష్టం చేయాలని తెలిపారు. సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె రామకృష్ణ, చేపూరి కళ్యాణ్, పల్లె సైదులు, రాములు, చేపూరి గోపి, తదితరులు పాల్గొన్నారు.



## వడపర్తిలో వ్యక్తి దారుణహత్య"

**భువనగిరి రూరల్ వడపర్తి జూలై 29**

(ప్రజాజ్యోతి)భువనగిరి రూరల్ పరిధిలోని వడపర్తిలో వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు.గత మంగళవారం సాయంత్రం తోటకూరి,భాను అనే వ్యక్తిని వడపర్తి గ్రామానికి చెందిన కొంతమంది వరుసకు అన్న దమ్ములు,అవుతారు.గొడ్డలితో నరకడంతో సికింద్రాబాద్ లోని యశోద,ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున 3:30 నిమిషాలకు చనిపోవడం జరిగింది.అంతకుముందే భూమికీ సంబంధించిన పంచాయతీ ఉండటంతో గత మంగళవారం కావాలని పంచాయతీ పెట్టుకుని మృతిని అన్నా,మల్లయ్య పై తోటకూరి మల్లేష్ తండ్రి బాల నర్సయ్య ఇంకొంత మందితో కలిసి పంచాయతీ పెట్టుకోకా తోటకూరి బాలయ్య కుమారుడు అజయ్ మృతుడి మల్లేష్ ను బైక్ మీద ఎక్కించుకుని పంచాయతీ జరిగిన,స్థలంలో తీసుకుని వెళ్లగా కావాలనే ఉద్దేశంతో మల్లేష్ అనే వ్యక్తి తమ అమ్మ శంకరమ్మ తోటి గొడ్డలి తెప్పించుకొని,వెనుకనుండి వచ్చి ఎలాంటి సంబంధం లేని భాను పై దాడి చేయడంతో హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.చికిత్స పొందుతూ సోమవారం తెల్ల వారుజామున మృతి చెందినట్లు,బంధువులు తెలిపారు.భాను మృతికి కారణమైన తోటకూరి మల్లేషం తండ్రి బాల నర్సయ్య, తోటకూరి సరమంద తండ్రి. లపై క్రిమినల్ చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆగస్టు 8వరకు జిల్లావ్యాప్తంగా జీవాలకు ఉచితంగా టీకాలు

## 10లక్షల గొర్రెలు,మేకలకు టీకాలు వేసే లక్ష్యం

## జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రమేశ్

**మిర్యాలగూడ,జూలై 29, (ప్రజాజ్యోతి):**

నల్లగొండ జిల్లాలో సుమారు 10 లక్షల గొర్రెలు, మేకలకు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్టు నల్లగొండ జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి.వి.రమేష్ తెలిపారు. మంగళవారం స్థానిక పశు వైద్యశాలలోవిలేఖరులతోమాట్లాడుతూ మంగళవారం నుండి ఆగస్టు 8 వరకు టీకాల కార్యక్ర మం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో నీలి నాలుక వ్యాధి(మూతి వాపు రోగం) వచ్చే అవకాశం ఉంటుందని, తొలుత తీవ్ర జ్వరంతో ప్రారం భమై నడవ లెని స్థితిలోకి గొర్రెలు, మేకలుంటాయని ఆయన తెలిపారు. తొలుత మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాలలో గల గొర్రెలు, మేకలకు ఉచిత నీలినాలుక వ్యాధి(మూతి వాపు రోగం) నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభించారు. ఇందులో భాగంగా మంగళవారం ఆలగడప, చింతపల్లి, పచ్చారుగడ్డ, వెంకటాద్రిపాలెం, గూడూరు గ్రామాలలో గల 3,644 గొర్రెలు, మేకలకు టీకాలు వేశారు. ఈ కార్యక్ర మాన్ని డాక్టర్ రమేష్ పరిశీ లించారు. జిల్లాలో



ఏటి మేజ్, టిహెచ్ఎంఎన్ గడ్డి విత్తనాలు 75 శాతం సబ్సిడీపై జిల్లాలోని అన్ని పశు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, మండల పశు వైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డాక్టర్ నాయిని దుర్గారమాదేవి, తుంగపాడు పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డాక్టర్ సిహెచ్.జ్ఞానేశ్వర్ ప్రసాద్, విఎల్ఓ నజీర్, జెవిఒలు జానిపాష, కృష్ణ , ఎల్ ఎస్ ఏ లు నాగేందర్, రమ్య, నాగరాజు యాదవ్, శ్రీకాంత్, ఓఎస్ లు గోపాలమిత్రలు, మైత్రిలు ఆలగడప, పచ్చారు గడ్డ గొర్రెల పెంపక దారుల సంఘాల అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, చిర్ర మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు

- రేషన్ కార్డులు.. ఇది నిరంతర ప్రక్రియ
- ఎమ్మెల్యే కుంభం భువనగిరి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి
- అలినగర్, బొల్లేపల్లి, బీమలింగం కాలువలకు త్వరలో నిధులు మంజూరు
- నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రజా ప్రభుత్వంలో పేదల కళ్ళలో ఆనందం

- ఎస్సి, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, జులై 29 (ప్రజాజ్యోతి)**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని ప్రజలు ఇబ్బందులు పడొద్దని రేషన్ కార్డులు.. ఇది నిరంతర ప్రక్రియ అని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని స్థానిక బాలాజీ ఫంక్షన్



హాల్లో నూతన ఆహార భద్రత కార్డులను (రేషన్ కార్డులు) పంపిణీ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉండేవని రెండు కోట్ల 80 లక్షల మంది సభ్యులు ఉండేవారని ఆ సంఖ్య ఇప్పుడు 97 లక్షలకు పెరిగిందని మూడు కోట్ల 15 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. సమాజంలో ఎక్కువ శాతం మంది పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో సన్నబియ్యం ఇస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ ప్రజా ప్రభుత్వంలో రేషన్ కార్డులు పంపిణీ చారిత్రక నిర్ణయం అని తెలిపారు. నియోజకవర్గంలో 41,198 రేషన్ కార్డు లబ్ది పొందడం జరుగుతుంది అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వనికి ప్రజలు స్థానిక ఎన్నికల్లో బ్రహ్మరథం పట్టాలని కోరారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి నియోజకవర్గన్నీ అన్నిరంగాల్లో అద్భుతమైన ప్రగతి పథంలో నడిపిస్తాడు అని హర్షం వ్యక్తం చేశారు. అలాగే అలినగర్, బొల్లేపల్లి, బీమలింగం కాలువలకు తప్పకుండా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సివిల్ సప్లై శాఖ ముఖ్య కార్యదర్శి బి.ఎస్ చౌహాన్ యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులు కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత



**చింతపల్లి జూలై 29 (ప్రజాజ్యోతి)**

చింతపల్లి మండలం సాయిరెడ్డి గూడెం గ్రామ చివర్లో ఇసుక రవాణ జరుగుతుందని సమాచారం మెరకు చింతపల్లి ఎస్సై రామ్మూర్తి వారి సిబ్బందితో కలిసి ఆకస్మి తనిఖీ చేసి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నారు.ఎస్సై రామ్మూర్తి తెలిపిన వివరాలు ప్రకారం మంగళవారం రోజున నమ్మదగిన సమాచారం మేరకు వాహనాలు తనిఖీలు చేస్తుండగా సాయిరెడ్డి గూడెం గ్రామ శివర్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు.మండలంలోని ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## టీబీ రోగులకు ఉచిత ఫుడ్ బాస్కెట్స్ పంపిణీ

**నాంపల్లి,జులై,29(ప్రజాజ్యోతి):**

డిప్యూటీ డిఎం మరియు హెచ్ ఓ, నల్లగొండ జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆదేశాల మేరకు మంగళవారం నాంపల్లి పీహెచ్సీ సిబ్బంది ఆధ్వర్యంలో మండలంలోని టీబీ రోగులందరికి ఉచితంగా ఫుడ్ బాస్కెట్స్ పంపిణి చేసారు.ఫుడ్ బాస్కెట్స్ కి హాస్పిటల్ సిబ్బంది ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి భవాని సాగర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫుట్ బాస్కెట్స్ ప్రతినెల నుండి ఆరు నెలల వరకు వారికి అందజేయనున్నట్లు తెలిపారు. ఆహార పోషకాలు అందించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ ఏకానతం, సూపర్వైజర్ అంజలి, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, ఓస్, ఎమ్మెల్ హెచ్ పి లు, ఏఎన్ఎమ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.



# కూరేకుల వెంకటయ్య మృతి బాధాకరం:కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు వేమన్ రెడ్డి

**మల్లేపల్లి,జులై 29, (ప్రజా జ్యోతి):**

కొండమల్లెపల్లి పట్టణానికి చెందిన కూరేకుల వెంకటయ్య మృతి బాధాకరం అని మల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి అన్నారు.కొండమల్లెపల్లి లో వెంకటయ్య మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటయ్య అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆయన భగవంతుని కోరుకుంటున్నట్టు అయన అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట దేవరకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ది శెట్టి సుధాకర్,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కైసర్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బక్కులు, ప్రభు తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జరిగే ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్ర విజయవంతం చేయాలి...!

## ఎస్ఎఫ్ఐ జాతీయకమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్




మిర్యాలగూడ,జూలై 29, (ప్రజాజ్యోతి):

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సంఘర్షణ సైకిల్ యాత్ర పోస్టర్ మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల లోఆవిష్కరించారు. ఈ సందర్భంగాఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈనెల 30వ తేదీ నుండి ఆగస్టు 6 తేదీ వరకు జరిగే ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ సంక్షేమ హాస్టల్లో సంరక్షణకై సంఘర్షణ సైకిల్ యాత్ర విజయవంతం చేయాలని కోరారు. ఈ యాత్ర నల్లగొండలో ఈనెల 30న ప్రారంభమై మిర్యాలగూడలో ఆగస్టు6న,ముగింపుసభజ రుగుతుందన్నారు .జిల్లావ్యాప్తంగా విద్యారంగ లో ఉన్న సమస్య లను అధ్యయనం చేసి సమ స్యలు పరిష్కారంఅయ్యేంతవరకుఎస్ఎఫ్ఐపోరుబాటనుకొనసాగిస్తుందనా న్రు.నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జరిగే సైకిల్ యాత్ర 33 మండలాలు ఆరు నియోజకవర్గాలు యాత్రజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్గొండ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు న్యూమాన్ ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షుడు అనిల్, డివిజన్ నాయకులు అజయ్, తరుణ్, కల్యాణ్, కవిత, ప్రసన్న,నాగపుష్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ ఎస్ పి నీటిని విడుదల చేయాలి.పేరాల వెంకటేష్

నాగారం జూలై 29 ప్రజా జ్యోతి.

వ్యవసాయ సాగు నిమిత్తం ఎస్సారెస్పీ కాలువలోకి నీటిని విడుదల చేయాలని అంబేద్కర్ ఆర్ట్ అసోసియేషన్ సంఘం రాష్ట్ర కోశాధికారి పేరాల వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సకాలంలో వర్షాలు రాక వ్యవసాయ



సాగు కుంటు పడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం రైతులను విస్మరించింది అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు అందజేసిన మాజీ కౌన్సిలర్

భువనగిరి,జూలై 29(ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణం 30వ వార్డు పహాడినగర్ లో, ఇందిరమ్మ,గృహ,నిర్మాణ లబ్ధిదారులకు మొదటి విడత ఒక లక్ష రూ/,రుణం మంజూరు ఆయన సందర్భంగా అట్టి రుణాన్ని 30 వ వార్డు,మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్,పార్టీ నాయకులు ఎండీ లయిక్ అహ్మద్,చేతుల మీదుగా, లబ్ధిదారుల కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,భువనగిరి అభివృద్ధి ప్రదాత స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,నాయకత్వంలో పట్టణంలోని ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు,తొందరగా పూర్తి అవుతున్నాయని ఇట్టి వాటికి బిల్లులు కూడా వస్తున్నాయని అన్నారు. డబ్బులు తొందరగా రావాలంటే లబ్ధిదారులు ఎస్ బి ఐ,బ్యాంకు ఖాతాలను ప్రతి ఒక్కరు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ ప్రజలు ఆధ్యాత్మిక భావనతో మెలగాలి

## మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి



రామన్నపేట,జూలై 29 (ప్రజా జ్యోతి

)రామన్నపేట మండలం వెల్లంకి గ్రామ ప్రజలు ఆధ్యాత్మిక భావనతో భక్తి భావంతో సుఖ సంతోషాలతో మెలగాలని వెల్లంకి తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు గ్రామంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ద్వితీయ వార్షిక కళ్యాణ మహోత్సవము లో గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయం నిర్మించి నిర్వహణ బాధ్యతలు చేస్తున్న తూడి మురళీధర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త తూడి మురళీధర్ దంపతులు, ఈడెం శ్రీనివాస్ దంపతులు, గంజి రంగయ్య దంపతులు పాల్గొన్నారు.

# శిధిలావ్యస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని కూల్చాలి.

## -అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పనస రవీనవిజయ్

మునగాల జూలై 29 (ప్రజాజ్యోతి):-

మునగాల మండలం కలుకోవ గ్రామంలోనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శిధిలా వ్యవస్థలో ఉన్న పాత భవనాన్ని కూల్చాలని పాఠశాల కమిటీ చైర్మన్ రవీనవిజయ్ కలెక్టర్ కు మరియు మండలఅధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. భవనం శిధిలావస్థలో ఉండడంతో పిల్లలు భయపడుతున్నారని, కూల్చడం వల్ల పాఠశాలలో విద్యార్థులు ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్ లాగా ఉపయోగపడుతుందని ఆమె కలెక్టర్ కు మరియు అధికారులకు వివరించారు.



# ఆకర్షణీయమైన అందం కోసం బ్యూటీ అండ్ వెల్నెస్ ల్యాబ్ లు ఉపయోగపడతాయి - ఎంఈఓ బాలాజీ నాయక్



దామరచర్ల, జూలై 29,(ప్రజాజ్యోతి):

గ్రామీణ ప్రాంత బాలికల ఆకర్షణీయమైన అందానికి బ్యూటీ అండ్ వెల్నెస్ ల్యాబులుఉపయోగపడతాయని మండల విద్యాధి కారి ఎం.బాలాజీ నాయక్ అన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్లో భాగంగాతెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల బొత్తలపాలెం నందు బ్యూటీ మరియు వెల్నెస్ హెల్త్ ల్యాబ్ లను ప్రారంభించి మాట్లాడుతూ ఆధునిక పరికరాలు అత్యాధునిక సౌకర్యాలతో ప్రత్యేక శిక్షణ పొందిన ఇన్స్ట్రక్టర్లచే కొమారదళ బాలికలకు శారీరక వికాసాన్ని పెంపొందించే ల్యాబ్లు గ్రామీణ ప్రాంత పాఠశాలలకు మంజూరు కావడంఅభినంద నీయమన్నారు. తల్లిదండ్రులు బాలికల సమగ్ర అభివృద్ధి ఆకాంక్షించే ఆదర్శ పాఠశాలను ఆదరించాలని కోరారు. వృత్తి విద్య కోర్సులైన బ్యూటీ వెల్నెస్, ఆరోగ్య విద్య కోర్సులు బాలికల బంగారు భవిష్యత్తుకుఉపయో గపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నరహరి ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్స్ కవిత,దుర్గా పాల్గొన్నారు.



## డైరీల పంపిణీ



నాగారం జూలై 29 ప్రజా జ్యోతి.

విద్యార్థులు డైరీలు రాయడం అలవాటు చేసుకోవాలని డి కొత్తపల్లి జెడ్పిహెచ్ఎస్ శ్రీమతి జానకి ప్రధానోపాధ్యాయురాలు అన్నారు. మంగళవారం ఆమె పాఠశాలలో విద్యార్థులకు డైరీలు పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు డైరీ రాయడం ద్వారా పాఠశాలలో జరిగే పాఠాలు అన్నింటిని మరచిపోకుండా మననం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సూర్యాపేటలోని శాస్త్ర ఉన్నత పాఠశాల రాయిని గూడెం యాజమాన్యం వారి ఆర్థిక సహకారంతో విద్యార్థులకు డైరీలను పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , ,శ్రీనివాస్,కిష్టయ్య, వీరయ్య, హేమామా లిని, పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రులు డెంగ్యూ పేరుతో భయభ్రాంతులకు గురి చేయవద్దు

### డెంగ్యూ కేసుల పేరుతో భయపెడితే చట్టరీత్యా చర్యలు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక

### జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం మందిరంలో జిల్లా లోని వైద్య అధికారులతో సమీక్ష

నల్గొండ జూలై 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):

డెంగ్యూ పేరుతో కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఒకవేళ అలా ఎవరైనా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. అలా ఇబ్బందులు సృష్టించే వారిపై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆమె ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా లోని వైద్య అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేపటి నుండి జిల్లా వ్యాప్తంగా మరోసారి మరో జ్వర సర్వేను నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని, సీజన్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని, అన్ని మందులను అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రతి వైద్యాధికారి తన పరిధిలోని పాఠశాలలను, హాస్టల్లను తప్పనిసరిగా సందర్శించి అవసరమైతే విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వోలు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, వైద్యాధికారులు, తదితరులు ఈ సమీక్షకు హాజరయ్యారు.



# రాష్ట్రంలోని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం

### సాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల

### మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి.

### సాగర్ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో 6 లక్షల 50వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది

నాగార్జున సాగర్ జూలై 29 (ప్రజా జ్యోతి)

నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రధాన క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు వదిలిన రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రాజెక్టు ప్రధాన 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేశారు ముందుగా, ప్రాజెక్టుకు జల హారతిని అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం మీడియా సమావేశంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు చరిత్రలో రెండవసారి జులై నెలలో నీటి విడుదల చేయడం జరిగింది,18 సంవత్సరాల తర్వాత సాగునీటి కి విడుదల చేశారు,రాష్ట్రంలోని ప్రాజెక్టులను ఆధునికరిస్తాము.పూడిక తీస్తాం-రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.అన్నారు,స్వర్గీయ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం అని అన్నారు.నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ల లోని 22 లక్షల ఎకరాలకు సాగునీరుతుందని చెప్పారు.జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలు,లాల్ బహదూర్ ఎడమ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు.తెలంగాణలో మొత్తం 6 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుండగా,నల్గొండ జిల్లాలో 1,50,000 ఎకరాలు,సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 30వేల ఎకరాలు,ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరందుతున్నదని తెలిపారు. 2005 సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్వర్ణోత్సవాలు.నిర్వహించడం జరిగిందని చెప్పారు.తను ఆరుసార్లు శాసనసభ్యుడిగా,ఒకసారి పార్లమెంటు సభ్యునిగా ఉంటూ ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టు మంత్రిగా నాగార్జున సాగర్ ద్వారా నీటిని వదలడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గత వానాకాలం, యాసంగి,వానాకాలం కలిసి రెండు లక్షల 81వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని.పండించడం జరిగిందని,ఇందులో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పాత్ర ముఖ్యమని అన్నారు.సాగునీటితో పాటు నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా గడచిన4 రోజులుగా 30000 క్యూసెక్కుల నీటిని తో పూర్తిస్థాయిలో,700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహాన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ఈ మల్లికార్జునరావు,నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ద్వారా మంత్రులు 6 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువ కు వదిలిన తర్వాత అధికారులు 26 గేట్లు ఐదు అడుగుల మేర పైకి ఎత్తి 2,10,000 నీటిని దిగువకు విడుదల. చేస్తున్నారు.అనంతరం మంత్రులు,అధికారులు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ను సందర్శించి కృష్ణ జలాలకు పుష్పాభిషేకం చేశారు.





ప్రాజెక్టు సమాచారం

### ప్రస్తుతం ఇన్ ఫ్లో

2,55,811క్యూసెక్కులు.ఔట్ ఫ్లో :2,47,213 క్యూసెక్కులు.పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,ప్రస్తుత నీటి మట్టం 587.60 అడుగులుగా వుంది,పూర్తిస్థాయి నీటి సామర్థ్యం,312.0450,ప్రస్తుత నీటి నిల్వ 305.8626 టీఎంసీలుగా ఉంది,

